
RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | మంగళవారం 9-6-2026 | సంచిక: 13 | సంఖ్య: 253 | పేజీలు: 4 | వెలు: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక
నేటి ప్రసాదం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు
తెలుగు రాష్ట్రాల్లో
విలేకరులు కావలెను.
అర్హతలు:
- పత్రికారంగంలో అసక్తి కలిగి ఉండాలి.
- తెలుగు భాషపై పట్టు ఉండాలి.
- రిపోర్టింగ్ అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.
- స్థానిక సంఘటనలు వెలికితీసే అవగాహనం ఉండాలి.
- సమాజ సేవ చేయగల ఉత్రహం ఉండాలి.
- అనుభవం లేనివారికి శిక్షణ ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి:
+91 90004 05386




# ఖజానా నింపుకునేందుకు..
# భూముల అమ్మకం

మహానగరం చుట్టూ ఉన్న విలువైన ప్రభుత్వ భూములను నగదుగా మార్చుకునేందుకు హెచ్ఎండీఏ సరికొత్త స్కెచ్ వేసింది. రాబోయే ఆరు నెలల పాటు నిరంతరాయంగా భూముల వేలం నిర్వహించి, ఏకంగా రూ. 12వేల కోట్లు రాబట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ భూముల వేలానికి తెరలేపింది. ఈ వ్యూహంలో భాగంగానే ఈ నెల 17 నుంచి సుమారు రూ. 3వేల కోట్ల విలువైన ప్లాట్ల విక్రయానికి సర్వం సిద్ధం చేసింది.

2లో

- ఆరునెలల పాటు నిరంతరాయంగా వేలం ప్రక్రియ
- రూ. 12వేల కోట్లు రాబట్టడమే లక్ష్యంగా ముందుకు
- 17 నుంచి రూ. 3వేల కోట్ల ప్లాట్ల విక్రయానికి సిద్ధం
- ప్రభుత్వ ఆర్థిక దాహానికి నగర సంపద బలి

మహానగరం చుట్టూ ఉన్న విలువైన ప్రభుత్వ భూములను నగదుగా మార్చుకునేందుకు హెచ్ఎండీఏ సరికొత్త స్కెచ్ వేసింది. రాబోయే ఆరు నెలల పాటు నిరంతరాయంగా భూముల వేలం నిర్వహించి, ఏకంగా రూ. 12వేల కోట్లు రాబట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ భూముల వేలానికి తెరలేపింది.

# విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..


- హాట్ మెటల్ పడి ఎనిమిది మంది సజీవ దహనం
- హాట్ మెటల్ ల్యాడిల్స్ కిందపడి సజీవదహనం
- స్టీల్ మెల్టింగ్ స్టేషన్-2లో చోటుచేసుకున్న ఘటన
- పలువురికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆందోళన



2లో

# భూకబ్జాలకు చెక్..

## బ్లాక్‌చెయిన్‌తో భద్రత: గత సర్కార్ భూబాగోతాలపై బాబు ధ్వజం!



ప్రాణమిచ్చయినా సరే.. తమ పది గుంటల భూమిని కాపాడుకోవడం సగటు రైతన్న నైజం. అలాంటి కన్నతల్లి లాంటి భూమికి చట్టాల పేరుతో ముప్పు వాటిల్లితే? గత ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూముల చుట్టూ జరిగిన బాగోతాలు, కబ్జాల పర్వం అక్షరాలా రైతుల గుండెల్లో గుబులు రేపాయి.

కంచే చేను మేసిన చందంగా.. రక్షించాల్సిన ప్రభుత్వమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, భూసర్వే పేర్లతో భూములను దిగమింగే ప్రయత్నం చేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎవరైతే తమకు తలొగ్గలేదో, వారి భూములను ఏకంగా నిషేధిత 22ఏ (22ఆ) జాబితాలో పెట్టి పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. ఈ అరాచకాలన్నింటికీ చరమగీతం పాడుతూ, ఇకపై రాష్ట్రంలో ఎవరూ భూ రికార్డులను ట్యాంపర్ చేయలేని విధంగా సరికొత్త సాంకేతికతను రంగంలోకి దించుతున్నట్లు సీఎం ప్రకటించారు.

**దారితప్పిన భూసర్వే.. 22ఏ తో బెదిరింపుల పర్వం :** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో భూ వివాదాల పరిష్కారం పేరుతో తెచ్చిన చట్టాలు సామాన్యుల పాలిట శాపంగా మారాయని చంద్రబాబు విశ్లేషించారు.

# కేంద్రంపై సమరమే

- విపక్ష 'ఇండియా' కూటమి నిర్ణయం..
- విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- 'ఎస్ఐఆర్'లో అక్రమాలపై సీజేఐకి లేఖ రాయాలని నిర్ణయం
- ఢిల్లీలో ప్రతిపక్ష కూటమి కీలక సమావేశం
- ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయం
- ఇకపై రెండు నెలలకోసారి కూటమి భేటీ.. తదుపరి భేటీ హైదరాబాద్‌లో..
- ఐక్యతను బలోపేతం చేసుకోవాలి: ఖర్గే

2లో

# మమతా బెనర్జీకి బిగ్ షాక్

- ఎన్డీయే కూటమికి 20 మంది టీఎంసీ ఎంపీల మద్దతు!
- స్పీకర్‌కు లేఖ రాస్తున్నట్లు కకోలి వెల్లడి.. ప్రత్యేక గ్రూప్‌గా ఏర్పడిన రెబెల్ ఎంపీలు
- బీజేపీ నేత భూపేంద్ర యాదవ్‌తో భేటీ అయినట్లు సమాచారం
- ఫిరాయింపుల చట్టం వర్తించకుండా పక్కా ప్లాన్

# ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు?

2లో

- మియాపూర్ సభలో ప్రసంగిస్తున్నముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రాష్ట్రానికి అవసరమైన అనుమతులు, నిధుల కోసం ఎందుకు పాటుపడరు?
- మియాపూర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజం
- హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, ఇతర ఎంపీలకు లేదా?
- సీఎంసీ భవనం సహా రూ.1,675 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

హైదరాబాద్: 'రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు కూడా గెలిస్తేనే కేంద్రంలో మోదీ ప్రధాని అయ్యారు. ఆయన సబర్మతీ రివర్‌ఫ్రంట్ కడితే ఆహా.. ఓహో.. అబ్బా అని పొగుడుతారు. కానీ మనకు అవసరమైన మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం అడ్డుకుంటారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీ స్థానాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములు కారా? మన అభివృద్ధికి, మన ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎందుకు ప్రయత్నించరు?





# ఫడ్నవీస్ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ అబద్ధం చెబుతున్నారు: బీజేపీ

- రాజ్యాంగ పదవిలో ఉండి రేవంత్ రెడ్డి అసత్యాలు చెబుతున్నారని బీజేపీ ఆరోపణ
- మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ అపాయింట్‌మెంట్ కోరారనడం అవాస్తవమని విమర్శ
- ఫడ్నవీస్ కార్యాలయం నుంచి ఎలాంటి అపాయింట్‌మెంట్ కోరలేదని వెల్లడి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర, దక్షిణ భారత రాజకీయాలు చేస్తోందని ఆరోపణ

# స్కూళ్ల కుదింపు..

## రేవంత్ సర్కార్‌పై కవిత తీవ్ర విమర్శలు

- తెలంగాణలో స్కూళ్ల కుదింపుపై మొదలైన రాజకీయ దుమారం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంపై బీఆర్ఎస్ నేత కవిత ఫైర్
- 27,000 పాఠశాలలను 4,000గా మార్చడం దారుణమన్న కవిత
- ఈ నిర్ణయం పేద, బాలికల విద్యకు గొడ్డలిపెట్టని విమర్శ
- గురుకులాల్లో విద్యార్థుల మరణాలపై సమీక్షించలేదని ఆరోపణ

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక


# ఖజానా నింపుకునేందుకు..
# భూముల అమ్మకం

ఈ వ్యూహంలో భాగంగానే ఈ నెల 17 నుంచి సుమారు రూ. 3వేల కోట్ల విలువైన ప్లాట్ల విక్రయానికి సర్వం సిద్ధం చేసింది. అయితే ప్రభుత్వ ఖజానా నింపుకొనేందుకు కొనసాగుతున్న ఈ వేగవంతమైన ఫండ్ పూలింగ్, వేలం ప్రక్రియలపై నగరవాసులు, పర్యావరణవేత్తల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వానికి తక్షణ ఆర్థిక అవసరాలు తీరాలన్నా... సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చాలన్నా, అభివృద్ధి పనులను పట్టాలెక్కించడానికి భూముల అమ్మకమే ఏకైక మార్గంగా మారినట్లు కనిపిస్తోంది. రాబోయే ఆరు నెలల యాక్షన్ ప్లాన్ ద్వారా హెచ్ఎండీఏ పరిధిలోని అత్యంత విలువైన ఓపెన్ ప్లాట్లు, ల్యాండ్ పార్శిళ్లను వేలానికి ఉంచుతున్నారు. జూన్ 17 నుంచి ప్రారంభం కానున్న ఈ వేలం ద్వారా మొదటి విడతలోనే రూ. 3వేల కోట్లు గుంజాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రాత్రికి రాత్రే నిధులు సమకూర్చుకోవాలనే ఈ ఆర్థిక దాహంతో భవిష్యత్ తరాల అవసరాలను ప్రభుత్వం పూర్తి విస్మరించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**హరితహారానికి తూట్లు...**

ఒకవైపు పర్యావరణ సమతుల్యత, అర్బన్ ప్లానింగ్ గురించి మాట్లాడే ప్రభుత్వం, నగరానికి ప్రాణవాయువును అందించే ఖాళీ స్థలాల్లో విస్తరించిన గ్రీన్ కారిడార్లను కాంక్రీట్ జంగిల్‌గా మార్చడానికి తానే స్వయంగా నోటిఫికేషన్లు ఇవ్వడం హాస్యాస్పదంగా మారింది. ఇటీవల హెచ్ఎండీఏ జారీ చేసిన వేలం నోటిఫికేషన్ పరిశీలిస్తే, కేవలం ల్యాండ్ వాల్యూను క్యాష్ చేసుకోవడమే పరమావధిగా కనిపిస్తోంది. రియల్ ఎస్టేట్ మార్కెట్ బూమ్‌లను అడ్డం పెట్టుకుని, గరిష్ఠ ధరలు పలికే కోకాపేట, బుద్వేల్ వంటి ప్రాంతాలతోపాటు నగర శివారుల్లోని లే అవుట్లను కూడా వేగంగా విక్రయించేందుకు సన్నాహాలు చేస్తోంది. నగరాభివృద్ధి సంస్థగా వ్యవహరించాల్సిన ఈ సంస్థ, కేవలం ఒక రియల్ ఎస్టేట్ బ్రోకరేజ్ సంస్థలా భూముల అమ్మకానికే పరిమితమవ్వడం నగర ప్రణాళికాబద్ధమైన వృద్ధిని దెబ్బతీస్తుందని అర్బన్ ప్లానింగ్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు**

మహానగరంలో రోజురోజుకు జనాభా పెరుగుతోంది. నివాస ప్రాంతాలు విస్తరిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భవిష్యత్‌తో ప్రజల ఉమ్మడి అవసరాల కోసం ప్రభుత్వ స్థలాలు ఎంతో కీలకం. రేపు నగరంలో ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఆర్టీసీ బస్టాండ్లు, ఆట స్థలాలు, పార్కుల నిర్మాణానికి స్థలాలు కావాలంటే ఎక్కడి నుంచి తెస్తారు? మాస్టర్ ప్లాన్ ప్రకారం పబ్లిక్ యుటిలిటీస్ కోసం కేటాయించాల్సిన భూములను సైతం వేలం వేసి ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థల చేతిలో పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అనేది సర్కార్ తెలుసుకోవాల్సింది.

**సుస్థిర అభివృద్ధి ఇంకెప్పుడూ?**

అభివృద్ధి, సంక్షేమ పేరుతో ప్రభుత్వ భూములను మంగళం పాడుతూ తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాలతో ఉపశమనం పొందుతుంది. కానీ దీర్ఘకాలంలో ఇదీ హైదరాబాద్ నగర మౌలిక స్వరూపాన్నే మార్చే ప్రమాదం ఉందంటున్నారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారిన నగర సంపదగా ఉండాల్సిన భూములు ఇలా వేలంపాటలతో ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలకు కట్టబెడితే... భవిష్యత్‌లో నగరంలో తీవ్రమైన స్థలాభావం, పర్యావరణ సమతుల్యత లోపంతో కొట్టుమిట్టాడక తప్పదు. ఇప్పటికైనా కేవలం ఆదాయ వనరులుగా ప్రభుత్వ భూములను చూస్తున్న ప్రభుత్వం... సుస్థిరమైన నగరాభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జూన్ 17 నుంచి భూముల వేలం

ఈ నెల 17 నుంచి భూముల వేలం పూర్తి కానుండగా, హకీంపేట్ ల్యాండ్ పార్శిల్(8.24 ఎకరాలు) లతో, మోకీలా, మేడిపల్లి లే అవుట్, చందానగర్, బైరాగిగూడ, నార్సింగి, బౌరంపేట్, సూరారం, పీర్జాదిగూడలోని ల్యాండ్ పార్శిళ్లను విక్రయించనున్నారు. ఇందులో కోర్ సిటీలో ఉన్న షేక్‌పేట్ మండలంలోని హకీంపేట్ గ్రామ పరిధిలో ఉన్న 8.24 ఎకరాల భూములతో ఏకంగా రూ. 1500 కోట్లు సమకూర్చుకునేందుక సన్నాహాలు చేస్తుండగా... ఈ నెల 30వరకు నిర్వహించే వేలంతో ఏకంగా రూ. 3వేల కోట్లు ఆదాయం తీసుకోవాలని చూస్తోంది.

## మమతా బెనర్జీకి బిగ్ షాక్



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఢిల్లీలో ఆమె 'ఇండియా' కూటమి అగ్రనేతలతో అత్యవసర సమావేశంలో పాల్గొన్న రోజే.. అటు లోక్‌సభలో ఆమె సొంత పార్టీకి చెందిన ఎంపీలు తిరుగుబాటు జెండా ఎగరేశారు. టీఎంసీ పార్టీకి ఉన్న 28 మంది ఎంపీల్లో దాదాపు 20 మంది అధికార ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. తృణమూల్ లోక్‌సభ చీఫ్ విప్ పదవి నుంచి తనను అకస్మాత్తుగా తొలగించడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న సీనియర్ నాయకురాలు కకోలి ఘోష్ దస్తీదార్ ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహిస్తున్నారు. ప్రజల తీర్పును గౌరవిస్తూ.. దేశ ప్రయోజనాల దృష్ట్యా తమ భవిష్యత్తు రాజకీయ ప్రయాణం ఎన్డీయే కూటమితోనే సాగాలని తాము బలంగా నమ్ముతున్నట్లు దస్తీదార్ ప్రకటించారు. తమతో పాటు ఉన్న 20 మంది ఎంపీల సంతకాలతో కూడిన మద్దతు లేఖను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు త్వరలోనే అందజేస్తామని మీడియాకు వెల్లడించారు. మరో రెబెల్ ఎంపీ షర్మిలా సర్కార్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ.. తాము పార్లమెంట్‌లో 20 మంది ఎంపీలతో ఒక ప్రత్యేక గ్రూప్‌గా ఏర్పడి ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కొత్త గ్రూప్‌నకు కకోలి ఘోష్ దస్తీదార్ చీఫ్ విప్‌గా, శతాబ్ది రాయ్ డిప్యూటీ లీడర్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. మహారాష్ట్రలో శివసేన పార్టీ చీలిపోయిన తరహాలోనే.. ఇప్పుడు బెంగాల్‌లోనూ అదే సీన్ కనిపిస్తోంది. ఇప్పటికే బెంగాల్ అసెంబ్లీలోనూ 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి తామే 'అసలైన తృణమూల్' అని ప్రకటించుకుంటున్న తరుణంలో.. ఇప్పుడు లోక్‌సభలోనూ మెజారిటీ ఎంపీలు చేజారిపోవడం గమనార్హం.

## విశాఖ స్టీల్ ప్లాంటులో ఘోర ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

దీంతో అత్యధిక ఉష్ణోగ్రత వద్ద ఉన్న ఉక్కు ద్రవం... కింద పనిచేస్తున్న కార్మికులపై పడింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, సమీపంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, ప్లాంటు అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ఈ ఊహించని దుర్ఘటనతో స్టీల్ ప్లాంటులో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదానికి గల ప్రాథమిక కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

## ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు?

ఎంతకాలం గుజరాత్‌కు గులాంలుగా ఉంటారు? ఈ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఇక్కడి ఎంపీలకు లేదా? నగర తాగునీటి అవసరాలకు గోదావరి, సింగూరు జలాలు, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్, మూసీ ప్రక్షాళనలకు అనుమతులు, నిధుల కోసం ఎందుకు పాటుపడరు?..' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. 'మున్సిపల్ వార్డు ఎన్నికలకు సైతం మోదీ పేరు చెప్పి ఓట్లు అడుగుతారు. ఇక్కడి మన మోరీలో మురికి తీయాలంటే మోదీ వస్తారా? అందుబాటులో ఉండి పనులు చేసేవారిని, ఇక్కడి సమస్యలు తెలిపిన వారిని గెలిపిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి..' అని అన్నారు. 'పదేపదే నేనేం చేశాననిఅడుగుతున్న వాళ్లు.. ప్రస్తుతం ఫామ్‌హౌస్‌లో ఉన్న కేసీఆర్ పదేళ్లలో, ప్రధాని మోదీ పన్నెండేళ్లలో ఏం చేశారో చెబితే.. గత రెండేళ్లలో నేనేం చేశానో చెబుతా. ఈ అంశంపై అసెంబ్లీలో నాలుగు రోజులు చర్చ పెడతాం. నేనేం చేశానో, ఏం ప్రణాళికలున్నాయో పీఏసీ చైర్మన్ గాంధీతోనే చెప్పిస్తా..' అని చెప్పారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మియాపూర్‌లో దాదాపు రూ.1,675 కోట్ల విలువైన..సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కార్యాలయ భవనం సహా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. 'రాజకీయాలు, జెండాలు, అజెండాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వివక్ష, వితండవాదం లేకుండా ప్రతిపక్ష పార?టలు ముందుకు రావాలి. 2009 ఎన్నికలకు ఆర్నెల్ల ముందు రాజకీయం చేద్దాం.. అప్పటిదాకా అభివృద్ధికి సహకరించాలి. చేతనైతే కేసీఆర్, కిషన్‌రెడ్డి విలువైన సూచనలివ్వాలే కానీ, అబద్ధాలు, అవినీతి, అహంకారంతో అడ్డుపడొద్దు. మీ చీకటి ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారు. నేను ఢిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రుల్ని కలిసిన ప్రతిసారీ మూడు రోజుల తర్వాత వారిని కలిసి.. పాలల్లో ఉప్పు వేసినట్లు.. పనులు చేస్తే ఆయనకే పేరొస్తదని కిషన్‌రెడ్డి చెడగొడతారు. ఇలాగే అభివృద్ధికి అడ్డం పడితే రాబోయే రోజుల్లో ప్రజలు పుట్టగతుల్లేకుండా తీర్పు ఇస్తారు. మీరు మళ్లీ ఢిల్లీ వెళ్లకుండా చేస్తారు..' అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆ నగరాల పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దనే..**

'ప్ర్యదాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నివసించే ఢిల్లీలో కాలుష్యం సమస్య. ముంబైలో వరదనీరు, ట్రాఫిక్, మురికివాడల సమస్యలు. ఐటీకి పేరెన్నికగన్న బెంగళూరులో ట్రాఫిక్ సమస్య. ఇంటినుంచి వెళ్తే ఎయిర్‌పోర్టుకు చేరేందుకు ఎంత సమయం పడుతుందో తెలియదు. చెన్నైలో అపార్ట్‌మెంట్లు, కాలనీలు వర్షమొస్తే నీళ్లలోనే. కోల్‌కతాలో బయటకు వెళ్లినవారు ఇంటికి ప్రాణాలతో తిరిగి వస్తారో లేదో తెలియని శాంతిభద్రతల సమస్య. వాటి తీవ్రతను అర్థం చేసుకునే హైదరాబాద్‌కు ఆ దుస్థితి రాకుండా నిపుణుల సూచన మేరకు మూడు కార్పొరేషన్లు చేశాం. ప్రజల సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కారమయ్యేలా సరిహద్దులు నిర్ణయించాం..' అని రేవంత్ తెలిపారు.

**పేదల కోసం లక్ష ఇళ్లు**

'కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా ఆడబిడ్డలు.. ఆదానీ, అంబానీలతో, కార్పొరేట్ దిగ్గజాలతో పోటీ పడుతున్నారు. వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు పెట్రోలు బంకుల నిర్వహిస్తున్నారు. అమెజాన్‌లో ఇందిరా మహిళాశక్తి స్టాల్స్ ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. ఆడబిడ్డలకు ప్రథమ ప్రాధాన్యం, నిరుద్యోగ యువతకు ద్వితీయ ప్రాధాన్యం ఇస్తున్నాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, స్పోర్ట్స్ స్కూళ్లు వంటివి ఏర్పాటు చేస్తున్నాం. మహానగరంలో పేదల కోసం లక్ష ఎల్ఐజీ, ఎంఐఈ ఇళ్లు కడతాం.

**గాజుల రామారంలో అంతర్జాతీయ స్థాయిలో బస్ టెరి?మనల్**

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గాజుల రామారంలో వెయ్యి ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో బస్ టెరి?మనల్ పనులు త్వరలో ప్రారంభించనున్నాం. సీఎంసీ కార్యాలయాన్ని సైతం ఐటీ కార్పొరేట్ కంపెనీల కార్యాలయాలను తలపించేలా నెట్‌జీరోగా నిర్మిస్తాం..' అని సీఎం చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..రాబోయే కాలంలో విశ్వనగరంగా ఎదిగేందుకు పనులు చేపడతామని చెప్పారు.

## కేంద్రంపై సమరమే

న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వంపై విపక్ష 'ఇండియా'కూటమి సమరశంఖం పూరించింది. మోదీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను గట్టిగా తిప్పికొట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం సాగించాలని నిర్ణయించింది. నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కూటమి నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసుగులో సాగుతున్న ఓట్ల లూటీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని నిర్ణయించారు. ఇండియా కూటమి సమావేశం రెండేళ్ల విరామం తర్వాత సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగింది. కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలపై భవిష్యత్ పోరాట కార్యాచరణపై రెండున్నర గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. విపక్షాల ఐక్యతను చాటుతూ ఇకపై ప్రతి రెండు నెలలకోసారి సమావేశం కావాలని నిర్ణయానికి వచ్చారు. తదుపరి సమావేశం ఆగస్టులో హైదరాబాద్‌లో జరుగనుంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమా వేశాల్లో సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు.

## భూకబ్జాలకు చెక్..

వివాదాస్పద 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' తీసుకువచ్చి అడ్డగోలుగా వ్యవహరించారని, భూసర్వే పేరుతో యథేచ్ఛగా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. స్థానిక నేతలు, అధికారులకు ఎవరైనా సహకరించకపోతే.. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఆ పేద రైతుల భూములను రాత్రికి రాత్రే సెక్షన్ 22ఏ (రిజిస్ట్రేషన్లకు వీల్లేని నిషేధిత భూముల జాబితా)లో చేర్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివల్ల ఎంతోమంది రైతులు తమ సొంత భూమిని అమ్ముకోలేక, అనుభవించలేక తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారని గుర్తుచేశారు. రాయలసీమకు కంపెనీలు.. గోదావరిలో భూసేకరణ కష్టం : రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, భూముల లభ్యతపై సీఎం ఆసక్తికరమైన భౌగోళిక, సామాజిక విశ్లేషణ చేశారు. రాయలసీమలో అనుకూలత: రాష్ట్రంలో కొత్తగా వస్తున్న భారీ పరిశ్రమలు, కంపెనీలు ఎక్కువగా రాయలసీమ వైపు చూస్తున్నాయని, అక్కడ విశాలమైన భూములు అందుబాటులో ఉండటంతో రైతులు కూడా పరిశ్రమల కోసం భూములు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నారని ఆయన తెలిపారు.

**గోదావరి జిల్లాల పరిస్థితి:** కానీ, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉందన్నారు. అత్యంత సారవంతమైన పచ్చని భూములున్న ఆ ప్రాంతంలో భూసేకరణ చాలా కష్టతరమైన వ్యవహారమని పేర్కొన్నారు. గోదావరి జిల్లాల ప్రజలు చాలా ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటారని, గొడవలకు, ఘర్షణలకు ఆమడదూరంలో ఉంటారని సీఎం కితాబిచ్చారు. అందుకే అక్కడ పరిశ్రమల ఏర్పాటుకు భూముల సమీకరణ ఒక సవాలుగా మారిందని స్పష్టం చేశారు.

**అక్రమాలకు చెక్.. పక్కాగా బ్లాక్‌చెయిన్ భద్రత :** గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది, భూ సమస్యల శాశ్వత పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "ఇకపై ఏ అధికారి, ఏ రాజకీయ నాయకుడు రైతుల భూ రికార్డులను కనీసం ముట్టుకోలేరు, ట్యాంపర్ చేయలేరు" అని కుండబద్దలు కొట్టారు. దీని కోసం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, సైబర్ భద్రత రంగాల్లో వాడుతున్న అత్యంత సురక్షితమైన బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఆంధ్రప్రదేశ్ భూ రికార్డుల వ్యవస్థకు అనుసంధానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సాంకేతికత వల్ల ఒకసారి భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదైతే.. దానిని హ్యాక్ చేయడం లేదా దొంగచాటుగా మార్చడం అసాధ్యం. ప్రతి మార్పుకూ పక్కాగా డిజిటల్ ఫుట్‌ప్రింట్ ఉంటుంది కాబట్టి, రైతుల ఆస్తులకు నూరు శాతం భద్రత లభిస్తుందని నిపుణులు సైతం స్పష్టం చేస్తున్నారు.

## ఫడ్నవీస్ అపాయింట్‌మెంట్‌పై రేవంత్ అబద్ధం చెబుతున్నారు: బీజేపీ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి కూడా అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసేందుకు ప్రయత్నించానని రేవంత్ రెడ్డి చెప్పడం పూర్తిగా అవాస్తవమని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడుతూ, ఫడ్నవీస్‌తో భేటీ కోసం రేవంత్ రెడ్డి ఎలాంటి అపాయింట్‌మెంట్ కోరలేదని, ఈ విషయాన్ని ఫడ్నవీస్ కార్యాలయమే స్పష్టం చేసిందని తెలిపారు. నెల రోజుల క్రితం ఒక మంత్రి (ఉత్తమ్) అపాయింట్‌మెంట్ కోరారని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రే స్వయంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర, దక్షిణ భారతదేశం మధ్య విభజన రాజకీయాలకు పాల్పడుతోందని రాంచందర్ రావు విమర్శించారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ సాధిస్తున్న పురోగతిని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతోందని ఆయన వ్యాఖ్యానించారు. అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ నేతలు స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా మూసీ నది ప్రక్షాళన, కాళేశ్వరం ప్రాజెక్టు వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే బాధితులకు పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు.

## స్కూళ్ల కుదింపు..

రాష్ట్రంలో ఉన్న 27,000 పాఠశాలలను 4,000కు కుదించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరమని టీఆర్ఎస్ చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వపు ఈ నిర్ణయం పేద విద్యార్థులను, ముఖ్యంగా బాలికలను విద్యకు దూరం చేసేలా ఉందని ఆమె ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ఒక వీడియో ప్రకటనలో కవిత ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుపట్టారు. ఈ నిర్ణయం అత్యంత దారుణమని ఆమె అభివర్ణించారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు మరణించినా, కనీసం సమీక్ష కూడా నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాఠశాలలు మూసివేతపై దృష్టి సారించడాన్ని ఆమె విమర్శించారు. విద్యాశాఖపై ప్రభుత్వానికి కనీస పట్టు లేదని ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక



## తరోడ గ్రామంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- మైనర్లకు వాహనాల డ్రైవింగ్ కు దూరంగా ఉంచండి
- అవగాహన కల్పించిన ఎస్ఐ బిట్ల పెర్సిస్, ఎంపీడీఓ

**ముధోల్ మండలం:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మాదకద్రవ్యాల వైపు ఆకర్షింపబడతారని దీనిపట్ల పెద్దలు పిల్లలను సరైన మార్గంలో పెట్టాలని ఆమె కోరారు. పల్లెటూర్లలో ఆడేటువంటి పేకాట, జూదం లాంటి వాటిని పెద్దలు నివారించాలని వాటి వల్ల యువత పై చెడు ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో, ఏఓ తదితర అధికారులతో కలిసి పాల్గొని గంజాయి,జూదం తదితర అక్రమ కార్యకలాపాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల వాహనాల డ్రైవింగ్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## విశ్రాంతి ఉద్యోగులు నా కుటుంబ సభ్యులు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**రామచంద్రాపురం జూన్ 08 :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు (రిటైర్డ్ ఎంప్లాయిస్) తన కుటుంబ సభ్యులలాంటి వారిని.. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఇటీవల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాశి,అయోధ్య, ఢిల్లీ, బెంగళూరు, మైసూర్, ఊటీ తదితర విహార యాత్రలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,దంపతులకు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత 26 సంవత్సరాలుగా విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి తనకు ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు అందిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. వారి సంక్షేమం కోసం సహకార అందించడంతోపాటు.. సమావేశాలు నిర్వహించేందుకు భవన నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందించామని గుర్తు చేశారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా.. పెన్షనర్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, సంఘం అధ్యక్షులు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, నాగభూషణం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర: కిషన్ రెడ్డి

### కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి

నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ గద్దె సుష్మ

### ప్రజల భాగస్వామ్యంతో పట్టణ సమగ్రాభివృద్ధి సాధ్యం

### కాజీపల్లి వార్డు సభలో 99 రోజుల ప్రణాళికపై అవగాహన

**జిన్నారం(గడ్డపోతారం) జూన్ 8 ( నేటి ప్రస్థానం ):** ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గద్దె సుష్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక)ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి వార్డులో నిర్వహించిన వార్డు సభకు చైర్‌పర్సన్ గద్దె సుష్మ అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ పి. తాన్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలు, అమలు విధానం, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడిన చైర్‌పర్సన్ గద్దె సుష్మ, పట్టణాభివృద్ధికి ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మురుగు కాలువల శుభ్రత, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల పర్యవేక్షణ,




అంతర్గత రహదారుల మరమ్మతులు, మొక్కల పెంపకం, ఇందిరమ్మ ఇళ్ల అమలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే గుర్తించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ పి. తాన్య మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడిందన్నారు. వార్డు స్థాయిలో సమస్యలను గుర్తించి వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతు బంధు, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాల అమలు, అర్హుల ఎంపిక, ప్రజా సేవల మెరుగుదలపై కూడా సమావేశంలో చర్చించినట్లు వివరించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మేనేజర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డీఏపీ అధిక ధరలకు విక్రయం.. డీలర్ లైసెన్స్ సస్పెండ్

### బిల్లులు లేకుండా విత్తనాలు విక్రయిస్తే సహించబోము

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా:** నిర్మల్ జిల్లా కేంద్రం తో పాటుగా, జిల్లా వ్యాప్తంగా రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ఎరువులను అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. భైంసా పట్టణంలో డీఏపీ ఎరువులను నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించిన ఘటనపై వ్యవసాయ శాఖ అధికారుల నివేదిక ఆధారంగా సంబంధిత డీలర్ లైసెన్సును సస్పెండ్ చేసినట్లు ఆయన సోమవారం వెల్లడించారు. వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు డీఏపీ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వహించామని చెప్పారు.




విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మరో నలుగురు ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి తాఖీదులు ఇచ్చినట్లు వెల్లడించారు. రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేయడం, ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించడం, నకిలీ విత్తనాల విక్రయం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు జరపడం వంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ఎరువుల దుకాణాలు, విత్తన విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఎరువులు, విత్తనాల సరఫరాలో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# ఉదయం పరుగుతో యువతకు స్ఫూర్తి

### హాఫ్ మారథాన్ పూర్తిచేసిన ఎస్సై దాస సుధాకర్

### గ్రామం నుండి గమ్యం నినాదంతో యువతకు అతి చేరువగా

**నిర్మల్ జిల్లా, ముధోల్ మండలం:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన దాస సుధాకర్ హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో అవంతిక తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్ నిజామాబాద్ విజిలెన్స్ ఏపీ టీఎస్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఆఫ్ మారథాన్లో పాల్గొని తన 44 ఏళ్ల వయసులో కూడా అత్యుత్తమ ఫిట్నెస్ను ప్రదర్శిస్తూ కేవలం రెండు గంటల 19 నిమిషాల సమయంలో 21 కిలోమీటర్ల లక్ష్యాన్ని ఛేదించి పలువురు నుండి అభినందనలు పొందారు. నిర్మల్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామానికి చెందిన వ్యక్తిగా, వ్యవసాయదారిని కుటుంబం నుంచి వచ్చినటువంటి వ్యవసాయ కూలీగా తన అనుభవాలను "వజ్రభారతి స్టాఫ్ రిపోర్టర్" తో పంచుకుంటూ తను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పెట్టిన భిక్షేనని తెలిపారు. పేదరికం అనుభవించిన తను వ్యవసాయ పనులు చేస్తూ డిగ్రీ పూర్తి చేసుకొని లాయర్గా ప్రాక్టీస్ చేస్తున్న తరుణంలో ఎస్సై నోటిఫికేషన్స్ పడటంతో అప్లై చేసి మొదటి దఫలోనే కొలువును సాధించడం అంతేకాకుండా గ్రామంలో మొట్టమొదటి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం విజిలెన్స్ లో పనిచేస్తున్నప్పటికీ దాస సుధాకర్ ప్రతిరోజు ఉదయం 5 కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి దానిని విలేజ్ టు విజన్ ( గ్రామం నుండి గమ్యం వరకు ) ద్వారా యువతకు కావలసినటువంటి భవిష్యత్తు కార్యాచరణ, అలాగే ఆరోగ్యమైనటువంటి శరీరం, ప్రశాంతమైనటువంటి తెలివైన మేధస్సు గురించి రోజు తన సోషల్ మీడియాలో వివరించడం ద్వారా ఒక నిర్మల్ జిల్లా నే కాకుండా నిజామాబాద్, రాజన్న సిరిసిల్లజిల్లా, హైదరాబాదు లాంటి యువకులకు మరింత చేరువగా మారాడు. చిన్నతనంలోనే తమ యొక్క లక్ష్యాన్ని మరిచిపోయి యువత




పెడుతూ పడుతున్నటువంటి తరుణంలో వారికి సరైనటువంటి దిశ నిర్దేశాన్ని ఇవ్వడం ద్వారా వందలో కొందరైనా మార్పు చెందుతే అదే చాలు అంటున్నారు దాస సుధాకర్. ఏది ఏమైనప్పటికీ 44 ఏళ్ల వయసులో అత్యుత్తమ ఫిట్నెస్ ప్రదర్శన కనబరుస్తూ నేటి యువతకు ఆదర్శమని చెప్పే సందేశాన్ని ఇవ్వడాన్ని పలువురు అభినందిస్తున్నారు.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక



## తరోడ గ్రామంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

- యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- మైనర్లకు వాహనాల డ్రైవింగ్ కు దూరంగా ఉంచండి
- అవగాహన కల్పించిన ఎస్ఐ బిట్ల పెర్సిస్, ఎంపీడీఓ

**ముధోల్ మండలం:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మాదకద్రవ్యాల వైపు ఆకర్షింపబడతారని దీనిపట్ల పెద్దలు పిల్లలను సరైన మార్గంలో పెట్టాలని ఆమె కోరారు. పల్లెటూర్లలో ఆడేటువంటి పేకాట, జూదం లాంటి వాటిని పెద్దలు నివారించాలని వాటి వల్ల యువత పై చెడు ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో, ఏఓ తదితర అధికారులతో కలిసి పాల్గొని గంజాయి,జూదం తదితర అక్రమ కార్యకలాపాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల వాహనాల డ్రైవింగ్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## విశ్రాంతి ఉద్యోగులు నా కుటుంబ సభ్యులు

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**రామచంద్రాపురం జూన్ 08 :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులు (రిటైర్డ్ ఎంప్లాయిస్) తన కుటుంబ సభ్యులలాంటి వారిని.. వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఇటీవల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాశి,అయోధ్య, ఢిల్లీ, బెంగళూరు, మైసూర్, ఊటీ తదితర విహార యాత్రలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,దంపతులకు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత 26 సంవత్సరాలుగా విశ్రాంతి ఉద్యోగుల సంఘానికి తనకు ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు అందిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. వారి సంక్షేమం కోసం సహకార అందించడంతోపాటు.. సమావేశాలు నిర్వహించేందుకు భవన నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందించామని గుర్తు చేశారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా.. పెన్షనర్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, సంఘం అధ్యక్షులు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, నాగభూషణం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణంలో బొగ్గు రంగానిదే కీలక పాత్ర: కిషన్ రెడ్డి

### కాంగ్రెస్ హయాంలో కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ గా బొగ్గు ఉండేదన్న కిషన్ రెడ్డి

నవభారత నిర్మాణంలో బొగ్గు రంగం అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ, గత యూపీఏ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో 'బొగ్గు' అంటే కేవలం కుంభకోణాలు, అవినీతి, అనిశ్చితికి మాత్రమే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. గత యూపీఏ పాలనలో బొగ్గు శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి జైలుకు కూడా వెళ్లారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ కాలంలో ఏకంగా రూ. 1.86 లక్షల కోట్ల భారీ బొగ్గు కుంభకోణాన్ని కాగ్ బట్టబయలు చేసిందని, ఆ తర్వాత సుప్రీంకోర్టు సైతం యూపీఏ ప్రభుత్వం కేటాయించిన అన్ని బొగ్గు గనుల కేటాయింపులను రద్దు చేసిందని పేర్కొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ గద్దె సుష్మ

### ప్రజల భాగస్వామ్యంతో పట్టణ సమగ్రాభివృద్ధి సాధ్యం

### కాజీపల్లి వార్డు సభలో 99 రోజుల ప్రణాళికపై అవగాహన



**జిన్నారం(గడ్డపోతారం) జూన్ 8 ( నేటి ప్రస్థానం ):** ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గద్దె సుష్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక)ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి వార్డులో నిర్వహించిన వార్డు సభకు చైర్‌పర్సన్ గద్దె సుష్మ అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ పి. తాన్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలు, అమలు విధానం, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడిన చైర్‌పర్సన్ గద్దె సుష్మ, పట్టణాభివృద్ధికి ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మురుగు కాలువల శుభ్రత, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల పర్యవేక్షణ, అంతర్గత రహదారుల మరమ్మతులు, మొక్కల పెంపకం, ఇందిరమ్మ ఇళ్ల అమలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే గుర్తించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ పి. తాన్య మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడిందన్నారు. వార్డు స్థాయిలో సమస్యలను గుర్తించి వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతు బంధు, రైతు భరోసా తదితర సంక్షేమ పథకాల అమలు, అర్హుల ఎంపిక, ప్రజా సేవల మెరుగుదలపై కూడా సమావేశంలో చర్చించినట్లు వివరించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మేనేజర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డీఏపీ అధిక ధరలకు విక్రయం.. డీలర్ లైసెన్స్ సస్పెండ్

### బిల్లులు లేకుండా విత్తనాలు విక్రయిస్తే సహించబోము

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా, జూన్ 08(వజ్రభారతి):** నిర్మల్ జిల్లా కేంద్రం తో పాటుగా, జిల్లా వ్యాప్తంగా రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ఎరువులను అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. భైంసా పట్టణంలో డీఏపీ ఎరువులను నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించిన ఘటనపై వ్యవసాయ శాఖ అధికారుల నివేదిక ఆధారంగా సంబంధిత డీలర్ లైసెన్సును సస్పెండ్ చేసినట్లు ఆయన సోమవారం వెల్లడించారు. వానాకాలం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులు డీఏపీ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో సంబంధిత డీలర్‌పై చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన మరో నలుగురు ఎరువుల డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి తాఖీదులు ఇచ్చినట్లు వెల్లడించారు. రైతుల నుంచి అధిక ధరలు వసూలు చేయడం, ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించడం, నకిలీ విత్తనాల విక్రయం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు జరపడం వంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ఎరువుల దుకాణాలు, విత్తన విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, ఎరువులు, విత్తనాల సరఫరాలో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# ఉదయం పరుగుతో యువతకు స్ఫూర్తి

### హాఫ్ మారథాన్ పూర్తిచేసిన ఎస్సై దాస సుధాకర్

### గ్రామం నుండి గమ్యం నినాదంతో యువతకు అతి చేరువగా

**నిర్మల్ జిల్లా, ముధోల్ మండలం:** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన దాస సుధాకర్ హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లో అవంతిక తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రన్ నిజామాబాద్ విజిలెన్స్ ఏపీ టీఎస్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఆఫ్ మారథాన్లో పాల్గొని తన 44 ఏళ్ల వయసులో కూడా అత్యుత్తమ ఫిట్నెస్ను ప్రదర్శిస్తూ కేవలం రెండు గంటల 19 నిమిషాల సమయంలో 21 కిలోమీటర్ల లక్ష్యాన్ని ఛేదించి పలువురు నుండి అభినందనలు పొందారు. నిర్మల్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామానికి చెందిన వ్యక్తిగా, వ్యవసాయదారిని కుటుంబం నుంచి వచ్చినటువంటి వ్యవసాయ కూలీగా తన అనుభవాలను "వజ్రభారతి స్టాఫ్ రిపోర్టర్" తో పంచుకుంటూ తను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పెట్టిన భిక్షేనని తెలిపారు. పేదరికం అనుభవించిన తను వ్యవసాయ పనులు చేస్తూ డిగ్రీ పూర్తి చేసుకొని లాయర్గా ప్రాక్టీస్ చేస్తున్న తరుణంలో ఎస్సై నోటిఫికేషన్స్ పడటంతో అప్లై చేసి మొదటి దఫలోనే కొలువును సాధించడం అంతేకాకుండా గ్రామంలో మొట్టమొదటి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం విజిలెన్స్ లో పనిచేస్తున్నప్పటికీ దాస సుధాకర్ ప్రతిరోజు ఉదయం 5 కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి దానిని విలేజ్ టు విజన్ ( గ్రామం నుండి గమ్యం వరకు ) ద్వారా యువతకు కావలసినటువంటి భవిష్యత్తు కార్యాచరణ, అలాగే ఆరోగ్యమైనటువంటి శరీరం, ప్రశాంతమైనటువంటి తెలివైన మేధస్సు గురించి రోజు తన సోషల్ మీడియాలో వివరించడం ద్వారా ఒక నిర్మల్ జిల్లా నే కాకుండా నిజామాబాద్, రాజన్న సిరిసిల్లజిల్లా, హైదరాబాదు లాంటి యువకులకు మరింత చేరువగా మారాడు. చిన్నతనంలోనే తమ యొక్క లక్ష్యాన్ని మరిచిపోయి యువత



పెడుతూ పడుతున్నటువంటి తరుణంలో వారికి సరైనటువంటి దిశ నిర్దేశాన్ని ఇవ్వడం ద్వారా వందలో కొందరైనా మార్పు చెందుతే అదే చాలు అంటున్నారు దాస సుధాకర్. ఏది ఏమైనప్పటికీ 44 ఏళ్ల వయసులో అత్యుత్తమ ఫిట్నెస్ ప్రదర్శన కనబరుస్తూ నేటి యువతకు ఆదర్శమని చెప్పే సందేశాన్ని ఇవ్వడాన్ని పలువురు అభినందిస్తున్నారు.

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/